మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :163 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 10-11-2024 పేజీలు :4 వెల : 2రూ

## ఇక గ్రాండ్ సెలబ్రేషన్స్ షురూ..!

నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 9 ఏడాది పూర్తి కావస్తుంది. అందుకు సంబరాలను నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. నవంబర్ 14 నెహ్రూ పుట్టినరోజు నుంచే ఫస్ట్ యానివర్సరీ సెలబ్రేషన్స్ స్టార్ట్ అవుతున్నాయి. మొత్తం 26 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో సంబరాలు చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికోసం ఒక క్యాబినెట్ సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీ శనివారం రోజు సచివాలయంలో సమావేశమైంది.గత సంవత్సర కాలంలో దేశంలో ఏ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణలో జరిగాయని అంశాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. విప్లవాత్మక ఊహకందని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమైంది. ఈ సంవత్సరంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను షోకేస్ చేస్తూ ప్రభుత్వం యొక్క లక్ష్యాలను ప్రచారం చేయనున్నారు. మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ?500 గ్యాస్ సిలిండర్ వచ్చిన ఆరు నెలల్లోనే 18 వేల కోట్ల రుణమాఫీ, పంట బీమా, మహిళా సంఘాలకు 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇలా వీటన్నింటిని భారీగా ప్రచారం చేయనున్నారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు అయిన నవంబర్ 14న ఉత్సవాలన ప్రారంభించి డిసెంబర్ 9న హైదరాబాదులో వేలాదిమంది కళాకారులతో సందడి చేయనున్నారు. లేజర్



షో క్రాకర్స్ షో ఇలా ఎన్నో స్పెషల్ ఎట్రాక్షన్స్ ఏర్పాటు చేస్తున్నారు. డిసెంబర్ 9 రోజు ఈ మధ్య నిర్వహించిన టిఎస్పిఎస్సి గ్రూప్ 4 లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందించాలని నిర్ణయించారు. వివిధ శాఖలకు చెందిన పోలీసు విధానాల ప్రకటన పలు ఒప్పందాలపై సంతకాలు, క్రీడా విశ్వవిద్యాలయానికి ఫౌండేషన్ కార్యక్రమం 16 నర్సింగ్ కళాశాలలో 28 పారామెడికల్ కాలేజీలకు ప్రారంభోత్సవం కూడా చేయనున్నారు. గోషామహల్ లో పోలీస్ గ్రౌండ్స్ లో ఉస్మానియా జనరల్ హాస్పిటల్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం కూడా డిసెంబర్ 9న చేయబోతున్నారు. దాంతోపాటు రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కూడా అదే రోజు లాంచ్ చేయబోతున్నారు.

ఏది ఏమైనప్పటికీ డిసెంబర్ 9 కి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో నెల రోజుల ముందు నుంచే సంబరాలు షురూ అవ్వబోతున్నాయి.

## మోదీజీ తెలంగాణలో కులగణన మొదలైంది..



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే కంటిన్యూ అవుతోంది. తొలిదశలో భాగంగా కుటుంబ యజమాని, ప్రాథమిక వివరాలతో ప్రతి ఇంటికి స్టిక్కర్లు అంటించే కార్యక్రమం ముగిసిన అనంతరం సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది.. అయితే.. తాము అధికారంలోకి వస్తే కచ్చితంగా కులగణన చేసి తీరుతాం అంటూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెబుతూ వస్తున్నారు. దీంతోనే అభివృద్ధి సాధ్యం అంటున్నారు. తెలంగాణ ఎన్నికల్లో కులగణన హామీతో పాటు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి.. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ఇప్పటికే ప్రకటించింది. కులగణనకు ముందు రాష్ట్రంలో పర్యటించిన రాహుల్ గాంధీ.. కులగణన ద్వారా దేశంలో ఏ వర్గం ప్రజలు ఎంతమంది ఉన్నారో తెలుస్తుందన్నారు. దీని ద్వారా అభివృద్ధి ఫలాలు వారికి ఏ విధంగా అందించవచ్చనే అంశంపై స్పష్టత వస్తుందని తెలిపారు. ఈ క్రమంలోనే.. తెలంగాణ కులగణన కొనసాగుతుండటంపై రాహుల్ గాంధీ ఆసక్తికర ట్వీట్ చేశారు. టీవీ9 వీడియోను షేర్ చేసిన రాహుల్ గాంధీ.. ప్రధాని మోదీజీ తెలంగాణలో కులగణన మొదలైందంటూ.. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.'మోదీ జీ తెలంగాణలో నేటి నుంచి కులగణన మొదలైంది. రాష్ట్రంలోని ప్రతి వర్గాల అభివృద్ధికి సంబంధించిన విధానాలను రూపొందించడానికి మేము దీని నుంచి పొందిన డేటాను ఉపయోగిస్తాము. త్వరలో మహారాష్ట్రలో కూడా ఇదే జరగనుంది. దేశంలో సమగ్ర కుల గణన చేపట్టడం బీజేపీకి ఇష్టం లేదన్న సంగతి అందరికీ తెలిసిందే.. నేను మోడీ జీకి స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను.. దేశవ్యాప్తంగా కుల గణనను మీరు ఆపలేరు. ఈ పార్లమెంట్‌లోనే కుల గణనను ఆమోదించి.. రిజర్వేషన్లపై 50% గోడను బద్దలు కొడతాం".. అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు.

## భారత్‌ను గొప్ప దేశంగా అభివర్ణించిన రష్యా అధ్యక్షులు..

నమస్తే హైదరాబాద్ : భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఇతర దేశాల కంటే వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ అగ్రరాజ్యాల జాబితాలో చేర్చడానికి భారతదేశం పూర్తిగా అర్హుడని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. రష్యాలోని సోచి నగరంలో గురువారం(నవంబర్ 9) 'వాల్‌డై డిస్కషన్ క్లబ్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అలాగే రష్యా అన్ని రంగాల్లో భారత్‌తో సంబంధాలను పటిష్టం చేసుకుంటోందని, ఇరు దేశాల మధ్య సంబంధాలపై ఒకరికొకరు లోతైన బంధం ఉందని పుతిన్ అన్నారు. 1.5 బిలియన్ల జనాభాతో, ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారత్. ప్రాచీన సంస్కృతి, భవిష్యత్తు అభివృద్ధికి అపారమైన సామర్థ్యం ఉన్న భారతదేశాన్ని నిస్సందేహంగా అగ్రరాజ్యాల జాబితాలో చేర్చాలని పుతిన్ అభిప్రాయపడ్డారు.భారత్‌ను గొప్ప దేశంగా అభివర్ణించిన పుతిన్.. రష్యా అన్ని రంగాల్లో భారత్‌తో సహకారాన్ని పెంచుకుంటుందని, దీంతో ఇరు దేశాల మధ్య విశ్వాస వాతావరణం నెలకొంటోందని అన్నారు. భారతదేశ జనాభాకు సంబంధించి, భారతదేశం 1.5 బిలియన్ల జనాభాతో మరియు




ప్రతి సంవత్సరం 1 కోటి జనాభాతో ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా ఉందని ఆయన అన్నారు. భారతదేశ ఆర్థిక పురోగతిపై, ఈ రంగంలో భారతదేశం ప్రపంచానికి ముందుందని అన్నారు.భారత్, రష్యాల మధ్య సంబంధాలపై స్పందించిన పుతిన్.. మన సంబంధాలు ఏ దిశలో, ఏ వేగంతో పెరుగుతాయనేది పూర్తిగా వాస్తవికతపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. తమ సహకారం ప్రతి సంవత్సరం అనేక రెట్లు పెరుగుతోంది. ఇరుదేశాల మధ్య రక్షణ సహకారాన్ని పుతిన్ ప్రస్తావిస్తూ..

2లో

## రాజ్ భవన్‌లో ఘనంగా ఉత్తరాఖండ్ దివస్.



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాజ్ భవన్‌లో శనివారం ఉత్తరాఖండ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్తరాఖండ్ దివస్ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారత ప్రభుత్వ నినాదం 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమం కింద ఉత్తరాఖండ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరాఖండ్ సంస్కృతి, సంప్రదాయం, వారసత్వాన్ని పలువురు ప్రముఖులు గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఉత్తరాఖండ్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.. రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన దార్శనికులు, పౌరుల పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ.. అమరవీరులకు నివాళులు అర్పించారు. తెలంగాణ, ఉత్తరాఖండ్ మధ్య లోతైన సాంస్కృతిక సంబంధాలను ప్రతిబింబించేలా ఈ వేడుకను నిర్వహించినట్లు తెలిపారు. ఉత్తరాఖండ్ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడంతోపాటు.. తెలంగాణ %-% ఉత్తరాఖండ్‌లను ఏకం చేసే సంప్రదాయాలు, లోతైన సంబంధాలను కూడా గుర్తుచేసుకుంటామని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తెలిపారు. ఉత్తరాఖండ్ స్వచ్ఛతతోపాటు.. తెలంగాణ పోరాట స్ఫూర్తి.. ఇలా ఎన్నో విషయాలు ఇరు రాష్ట్రాల్లో లోతుగా ప్రతిధ్వనిస్తాయని తెలిపారు. ఉత్తరాఖండ్‌ని వర్ణించే భాగస్వామ్య విలువలు, సంస్కృతీ సంప్రదాయాలు, స్థితిస్థాపకత తెలంగాణ వారసత్వంలో బంధుత్వంలా ఉంటాయని తెలిపారు.

## మహా ఎన్నికల్లో రేవంత్ వ్యూహం..



నమస్తే హైదరాబాద్ : మహారాష్ట్ర ఎన్నికల్లో విజయం కోసం కాంగ్రెస్ కూటమి కొత్త వ్యూహంతో ముందుకు వెళుతుంది. ముఖ్యంగా, అక్కడ తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రచారం కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫార్ములాను అమలు చేయాలని ప్లాన్ చేస్తుంది. ఇప్పటికే 40 మంది స్టార్ క్యాంపెయినర్ లిస్ట్ లో ఉన్న రేవంత్ ను ఫుల్ ఫ్లెడ్జ్ గా ఉపయోగించుకోవాలని డిసైడ్ అయ్యిందట హై కమాండ్.. ఇలా రేవంత్ ఫాలోయింగ్ తో మహారాష్ట్రలో దూసుకెళ్లాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలోనే మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి బీజేపీపై కౌంటర్ ఇచ్చారు. మహారాష్ట్ర ఎన్నికల్లో గ్యారంటీలపై రగడ కొనసాగుతోంది.. మహారాష్ట్రలో కాంగ్రెస్‌ని గెలిపిస్తే మరో తెలంగాణలా అవుతుందని ప్రధాని మోదీ ఇప్పటికే విమర్శలు సంధించగా.. తెలంగాణపై ప్రధాని మోదీ తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మహారాష్ట్ర ప్రజలకు వాస్తవాలు చెప్పడానికే వచ్చానని.. మోదీ అబద్ధాలు చెప్పడం ఆపే వరకు మేము వాస్తవాలు చెబుతూనే ఉంటామంటూ రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం లో పేర్కొన్నారు. తెలంగాణలో 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని.. సాగు చట్టాలతో రైతులను అదానీ,అంబానీకి అప్పగించే కుట్ర మోదీ చేశారంటూ రేవంత్‌రెడ్డి ఆరోపించారు.మహారాష్ట్రలో ఇప్పటికే కాంగ్రెస్ పాలిత ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రముఖ నేతలు ప్రచారంలో బిజీగా ఉన్నారు. రేవంత్ కూడా ఇప్పటినుంచి మహారాష్ట్రలోనే ఉంటూ పూర్తిగా ప్రచారంలో పాల్గొనాలని నిర్ణయించారు. రేవంత్ బలమైన ప్రసంగాలు, బీజేపీపై నేరుగా విమర్శలు చేసే తీరుతో ప్రచారంలో కీలకంగా ఉంటారని కాంగ్రెస్ నమ్ముతుంది .

తెలంగాణ నేతల ఉత్సాహం మహారాష్ట్రలో ఇప్పటికే తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ప్రచార బాధ్యతలు చేపట్టారు ఏఐసీసీ నేత వంశీ చంద్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపీలు కిరణ్ కుమార్ రెడ్డి, సురేష్ శెట్కర్ ఉన్నారు %ొ%రేవంత్ రావడంతో వీరి ఉత్సాహం మరింత పెరిగింది. మహారాష్ట్రలో కాంగ్రెస్ విజయానికి ఈ టీమ్ వర్కవుట్ అవుతుందని హైకమాండ్ విశ్వసిస్తోంది.

# భారత్‌ను గొప్ప దేశంగా అభివర్ణించిన రష్యా అధ్యక్షులు..

దీన్ని బట్టి రెండు దేశాల మధ్య సంబంధాలు ఎంత దృఢంగా ఉన్నాయో అంచనా వేయవచ్చని అన్నారు. భారత సైన్యంలో అనేక రకాల రష్యా ఆయుధాలు వాడుతున్నారని, దీన్ని బట్టి ఇరు దేశాల సంబంధాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చునని పుతిన్ అన్నారు. రష్యా భారత్‌కు ఆయుధాలను విక్రయించడమే కాకుండా సాంకేతిక సహకారాన్ని కూడా అందిస్తుంది. దీని వల్ల భారత్ సైనిక సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. బ్రహ్మోస్ క్రూయిజ్ క్షిపణిని ఉదాహరణగా చెబుతూ.. భారత్, రష్యాలు సంయుక్తంగా దీన్ని రూపొందించాయని చెప్పారు. బ్రహ్మోస్ క్షిపణిని వాయు, సముద్రం, భూమి అనే మూడు రకాల వాతావరణాల్లో వినియోగించేలా రూపొందించామని చెప్పారు. భారత్‌తో కలిసి ఈ ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని పుతిన్ చెప్పారు. రెండు దేశాల ఉమ్మడి ప్రాజెక్టుల వల్ల మరే ఇతర దేశానికి ఎలాంటి ఇబ్బంది కలగకూడదని రష్యా అధ్యక్షుడు అన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రాజెక్టులపై ఇరు దేశాలు పనిచేస్తాయని, ఇది తమ మధ్య విశ్వాసం మరియు సహకారాన్ని మరింత పెంపొందిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పుతిన్ భారత్–చైనా సంబంధాలపై కూడా మాట్లాడుతూ రెండు దేశాల మధ్య కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, అయితే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి భూమి పూజ



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 9) నాగారం గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శనివారం గౌడ కులస్తులు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నవధాన్యాలు, కొబ్బరికాయల హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించి ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు బంధారపు వెంకటయ్య, బాలగాని మురళి, అనంతుల వెంకటయ్య, బంధారపు పిచ్చయ్య, అనంతుల మల్లయ్య, అనంతుల యాదగిరి, పాముకుంట్ల అంజయ్య, ఖమ్మంపాటి చంద్రయ్య, అనంతుల లాలు, అనంతుల ముత్తయ్య, బాలగానినారాయణ, బాలగాని నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నారాయణ కుటుంబాన్ని పరామర్శించిన "విక్టరీ వాకర్స్" పరపతి సంఘం సభ్యులు...



వరంగల్, నవంబర్ 9 (నమస్తే హైదరాబాద్)
గేటర్ వరంగల్ 20 డివిజన్ కాశీబుగ్గ కు చెందిన రిటైర్డ్ టీచర్, తోట లక్ష్మీ నారాయణ (80) శుక్రవారం అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను విక్టరీ వాకార్స్ పరపతి సంఘం అధ్యక్షుడు జూలూరి గంగాధర్ ఆధ్వర్యంలో శనివారం సంఘం సభ్యులు పరామర్శించి, లక్ష్మీ నారాయణ పార్థివ దేహానికి పూల మాల వేసి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా విక్టరీ పరపతి సంఘం అధ్యక్షుడు జూలూరి గంగాధర్ మాట్లాడుతూ లక్ష్మి నారాయణ గౌరవ ప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ, ఎందరో విద్యార్థిని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దారనీ,విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను బోదించారని లక్ష్మీ నారాయణ సేవలను కొనియాడారు.

హటాత్తుగా లక్ష్మీ నారాయణ చనిపోవడం చాలా బాధాకరం అని అన్నారు. దేవుడు ఆ కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విక్టరీ పరపతి సంఘం సభ్యులు మేకల సంజీవరావు, కోరే అనిల్ కుమార్,
ఈసంపెల్లి ప్రభాకర్,మండల రవి,యెర్రం రమేష్, గౌడ రఘుపతి, కందుకూరి శశిధర్, సీనియర్ జర్నలిస్ట్ వెంకన్న కందికట్ల, తదితరులు పాల్గొన్నారు.

# పైపులైన్ లీకేజీ పనులు త్వరగా పూర్తి చేయండి ..కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ లోని సాయి నగర్ కాలనీ 40 ఫీట్ రోడ్డులో మంచినీటి పైప్ లీకేజీ ఏర్పడింది ప్రజలకు ఇబ్బంది కలగకుండా స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి విచ్చేసి హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి మేనేజర్ తిరుపతి తో కలిసి లీకేజీ పనులను పరిశీలించి తొందరగా పూర్తిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ విజయపాల్ రెడ్డి డివిజన్ కాలనీ ల అధ్యక్ష కార్యదర్శులు రవిందర్ చారి,మధుసూదన్,భాను,వాటర్ లైన్ మెన్ తదితరులు పాల్గొన్నారు..

# బి ఎమ్ ఆర్ ఎస్ స్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన బి ఆర్ ఎస్ నాయకుడు కొత్త రవి గౌడ్



మేడ్చల్ జిల్లా, మేడిపల్లి, బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్ ): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ చెంగిచెర్ల లోని బి ఎం ఆర్ ఎస్ గ్రామర్ స్కూల్ లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చంగిచెర్ల గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్ ఈ సందర్బంగా మాట్లాడుతూ బి ఎం ఆర్ ఎస్ గ్రామర్ స్కూల్ లో మంచి విద్యను అందిస్తు విద్యార్థులకు మెరుగైన విద్యను అందిచలానే ఉదేశ్యంతో ఈ రోజు విద్యార్థులకోసం కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించడం చాలా సంతోషం అని అన్నారు. ఈ సందర్బంగా బి ఎం ఆర్ ఎస్ గ్రామర్ స్కూల్ యాజమాన్యన్ని ప్రశంసించారు

# "కులగణన"కే సర్వేను పరిమితం చేయాలి

నమస్తే హైదరాబాద్ : రాష్ట్రంలో కులగణన పేరుతో జరుపుతున్న సర్వేలో కులాల వివరాలు కాకుండా ప్రజలకు చెందిన ఆస్తుల అప్పుల వివరాలు ఎందుకు నమోదు చేయాలను కుంటున్నారో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం సకల జనుల సర్వే అని జరిపించి, ఆసర్వే రిపోర్టును బయట పెట్టలేదని ఆరోపించారు. ఆ రిపోర్ట్ ఏమైంది? ఆ రిపోర్ట్ ను ప్రజల ముందు పెట్టాల్సిన బాధ్యతను విస్మరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో సర్వే పేరుతో పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులను ఇళ్ళ వెంట తిప్పడమేమిటి? గతంలో సర్వే పేరుతో జరిగిన హడావిడి సమయంలో ఎక్కడెక్కడో పనులు చేసుకుంటున్న వారు వేల రూపాయలు ఖర్చు పెట్టి స్వంత ఊళ్ళకి వచ్చారు. మళ్ళీ ఇప్పుడు సర్వే అంటే ఎక్కడెక్కడో ఉన్నవారు మళ్ళీ వేలాది రూపాయలు ఖర్చు పెట్టుకోవాలా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం జరిపిన సర్వే రిపోర్ట్ ను తక్షణమే సమీక్షించాలని, ప్రస్తుత సర్వేను కేవలం కులగణనకే పరిమితం చేయాలని, వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లి ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని డిమాండ్ చేసారు.

# ఉప్పల్ భగయాత్ లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కి వినతి పత్రం



ఉప్పల్ (నమస్తే హైదరాబాద్): ఉప్పల్ భగాయత్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)
ఆధ్వర్యంలో డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు
ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం డిగ్రీ కళాశాల మంజూరు చేయడం జరిగింది అని భగాయత్ లో ఏర్పాటు చేయాలనే కోరడం జరుగుతుంది అని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎబివిపి ఉప్పల్ జోన్ కన్వీనర్ బుర్ర అఖిల్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధమానుకోట గ్రామంలో మాల మహానాడు నూతన కమిటీ ఎన్నిక



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 9) తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశానుసారంగా తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షులు గంట లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గంట సందీప్, మాల మహానాడు నాయకులు మద్దెల ప్రభుదాస్, గంట యాకూబ్, వేరుపుల వెంకన్న, చింటూ, ఆధ్వర్యంలో శనివారం నాగారం మండలంలోని వర్తమానుకోట గ్రామంలో నూతనముగా మాల మహానాడు కమిటీ ఎన్నికోవడం జరిగింది.గౌరవ సలహాదారునిగా ఎడ్ల బాబు,గ్రామ మాల మహానాడు అధ్యక్షునిగా జాజుల సామేలు, ఉపాధ్యక్షులుగా సంగి శెట్టి మదర్, ప్రధాన కార్యదర్శి గండమల్ల శాతయ్య, కార్యదర్శి ఉయ్యాల యాకోబు, కోశాధికారి ఉయ్యాల కరుణాకర్, కార్యవర్గ సభ్యులుగా మేడే రాజు, ఇయ్యాల బిక్షం, రాములు, కట్ట వెంకన్న, ఎడ్ల శీను ఎన్నుకోబడినట్టు తెలిపారు.

# అయ్యప్ప భక్తులకు పుల్లూరు ఉపేందర్ గురుస్వామి అన్నప్రసాదం

నమస్తే హైదరాబాద్ : రాజపేట మండల కేంద్రానికి చెందిన ఎస్ వి బిల్డర్స్, డెవలపర్స్ ఎండి, గురు స్వామి పుల్లూరు ఉపేందర్ 41 రోజులపాటు మాలాధారణ భక్తులకు అన్నప్రసాద0 అందించే కార్యక్రమంలో భాగంగా శనివారం 12వ, రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 300 మంది అయ్యప్ప మాలాధారణ భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్టోబర్ 28న, సైదాబాద్ లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు, డిసెంబర్ 8వ, తేదీన కార్యక్రమం ముగించనున్నట్లు పుల్లూరు ఉపేందర్ స్వామి చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల పలువురు ఉపేందర్ స్వామిని అభినందించారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



కాజీపేట్ నవంబర్ 9 నమస్తే హైదరాబాద్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం సభ్యత్వ నమోదు 2024-26 సంవత్సరాల గాను సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అడహక్ కమిటీ కన్వీనర్ ఆర్షనపల్లి విద్యాసాగర్ రావు అధ్యక్షతన కాజీపేట బాపూజీ నగర్ టిడిపి వరంగల్ పార్లమెంట్ కార్యాలయంలో జరిగింది.

మొదట సీనియర్ స్వర్గీయ శ్రీ ఎన్టీఆర్ చిత్రపటానికి జ్యోతి వెలిగించి, పూలమాల వేసి నాయకులు నివాళు లర్పించారు.

ఈ సమావేశంలో మొదట జరుగుతున్న పార్టీ సభ్యత నమోదుపై విస్తృతంగా చర్చించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ బలహీన వర్గాల పార్టీ, అన్న ఎన్టీఆర్ మరియు చంద్రబాబు ఆశయాల నిర్వాహణకు కార్యకర్తలు సభ్యత్వ నమోదులో ముందు ఉండాలని వరంగల్ పార్లమెంట్ అడ హక్ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు తీర్మానించడం జరిగింది, గ్రామ, మండల, నియోజకవర్గ, పట్టణ, కార్పొరేషన్లలో క్షేత్రస్థాయి నుండి సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలని నిర్ణయించడం జరిగింది.

ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ కమిటీ కన్వీనర్ ఆర్షనపల్లి విద్యాసాగర్ రావు తో పాటు పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు హనుమకొండ సాంబయ్య, పుట్ట రజినీకాంత్, ముంజా వెంకట్రాజం, చాడ మరియ, కి. నరేష్, శ్యామ్ సుందర్, శ్రీనివాస్, శ్రీకాంత్, రవీందర్ గుప్త, యాకుబ్, మనోహర్, మహేందర్, నరేందర్, సంపత్, కె. రాజు, జయశంకర్, విజయ్, శేషాద్రి, కుమారస్వామి తదితరులు ఉన్నారు.

## వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : కొండాపూర్ డివిజన్ పరిధిలోని కాంతివనం కాలనీ పార్క్ మై హోమ్ మంగళ సమీపంలో గురుస్వామి కేశవ ఆధ్వర్యంలో ఆర్ఆర్ సాయి,బైరా ఇన్ఫ్రా సంస్థలు అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి 18 మెట్ల పూలమాలలతో అలంకరించి అయ్యప్ప, గణపతి, కుమారస్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు చేశారు. స్వాములు శరణు ఘోషల మధ్య భజనలు, కీర్తనలు పాడుతూ ప్రత్యేక పడిపూజ చేశారు. అయ్యప్ప స్వాముల నామస్మరణతో పరిసరాలు మార్మోగాయి. అయ్య ప్పకు అష్టాభిషేకాలు, అష్టోత్తర శతనామావళితో పూజలు జరిపారు. ఈ మహాపడి పూజలో కాలనీ వాసులు పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకున్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ గిరిజనుల ఫోరం అధ్యక్షుడు బానోతు రాజన్న గజ్వేల్ ఫామ్ హౌస్ లో తెలంగాణ ఉద్యమకారుడు రథసారథి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు . సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని. మళ్లీ రానున్న ఎలక్షన్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు.

## వాష్ అండ్ గో కార్ డిటైలింగ్ స్టూడియోను ప్రారంభించిన పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : చందానగర్ డివిజన్ పరిధిలోని కెఎస్ఆర్ ఎన్క్లేవ్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన వాష్ అండ్ గో కార్ డిటైలింగ్ స్టూడియోను శనివారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మియాపూర్ ఏసిపి నర్సింహ రావు,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి ముఖ్యఅతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు సౌజన్య , నాయకులు అన్వర్ షరీఫ్, దాత్రి నాథ్ గౌడ్, కనికి రెడ్డి, కాజా ,రామారావు, చంద్రశేఖర్, సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ లో మూడవ రోజూ కొనసాగిన క్యాన్సర్ ఎన్ సి డి స్క్రీనింగ్



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సైబరాబాద్ పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత స్క్రీనింగ్ కార్యక్రమం సైబరాబాద్ సీటీసీ క్యాంపస్‌లో మూడవ రోజు కొనసాగింది. నవంబర్ 7న ప్రారంభమైన ఈ మెగా మెడికల్ హెల్త్ క్యాంప్, డిసెంబర్ 23 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇప్పటివరకు 1,000 మందికి పైగా స్క్రీనింగ్ మరియు ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ సిబ్బంది నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ స్క్రీనింగ్ కార్యక్రమం ద్వారా, బ్రెస్ట్ మరియు సర్వికల్ క్యాన్సర్‌తో పాటు ఇతర ఎన్సిడి లను ముందస్తుగా గుర్తించి, సమయానుకూలమైన వైద్య సేవలు అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ స్క్రీనింగ్‌లో మొబైల్ స్క్రీనింగ్ బస్సుల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ముందస్తు నిర్ధారణ పరీక్షలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ అధికారులు, సిబ్బంది, ఎస్ సి ఎస్ సి సభ్యులు సహా తదితరులు పాల్గొన్నారు

## బాష్పాక సోమయ్య మృతదేహానికి నివాళు లర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ) మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు. దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బాష్పాక సోమయ్య శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్. పిఎసిఎస్ వై చైర్మన్ నక్క రమేష్. భాష పాక సోమయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో. మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి మజార్. ఏరువా రపిల్ రెడ్డి, మాజీ రైతు సమితి సభ్యులు పడమటి బిక్షపతి, నాగేష్,భాష్పాక రాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు ,

## రైతన్న డాక్యుమెంటరీ షార్ట్ ఫిలిం రిలీజ్

షార్ట్ ఫిలింను రిలీజ్ చేసిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో కోదాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలో శుక్రవారం మన కోదాడ అభివృద్ధి ప్రదాత గౌరవనీయులు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేతుల మీదుగా రైతన్న డాక్యుమెంటరీ షార్ట్ ఫిలిం ను రిలీజ్ చేయడమైనది. ఈ వెబ్ సిరీస్ లో పిఎసిఎస్ చైర్మన్ లు, డైరెక్టర్లు, నటీనటులుగా కాసాని శివ దర్శకత్వంలో రూపొందించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ధాన్యం కొనుగోలు సెంటర్ల ఉపయోగాలు, రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, అవగాహన, పొందుపరచడం జరిగింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల వారి బాధ్యత అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామనేని శ్రీనివాస్, బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుడిగం నరేష్ కుమార్ ( నాని), గుండెపునేని ప్రభాకర్ రావు, కమతం వెంకటయ్య , సీతారామయ్య, దర్శకులు కాసాని శివ, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## మరోసారి బాలయ్యతో సందడి..





ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహాలో నందమూరి బాలకృష్ణ అన్‌స్టాపబుల్ సీజన్ 4 కూడా విజయవంతంగా దూసుకుపోతుంది. మునుపెన్నడూ చూడని విధంగా బాలయ్య తన హోస్టింగ్ తో ప్రేక్షకులను మెప్పిస్తున్నారు. సినీతారల కెరీర్, పర్సనల్ విషయాల గురించి అడియన్స్ కోరుకుంటున్న విషయాలను తెలుసుకుంటున్నారు. ఇప్పటికే మూడు సీజన్స్ సక్సెస్ కాగా.. ఇప్పుడు సీజన్ 4 సైతం ఆకట్టుకుంటుంది. ఇప్పటికే రెండు ఎపిసోడ్స్ స్ట్రీమింగ్ కాగా.. తాజాగా నాల్గవ ఎపిసోడ్ పై సర్ ప్రైజ్ ఇచ్చింది ఆహా టీం. శుక్రవారం నుంచి మూడవ ఎపిసోడ్ కూడా స్ట్రీమింగ్ అవుతుంది. ఈ ఎపిసోడ్ లో కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కంగువ ప్రమోషన్లలో భాగంగా సందడి చేశారు. అలాగే సూర్యతో పాటు బాబీ డియోల్, డైరెక్టర్ శివ బాలయ్యతో కలిసి అలరించారు. ఇదిలా ఉంటే.. ఇప్పుడు బన్నీ ఫ్యాన్స్ కు సర్ ప్రైజ్ ఇచ్చారు. నాల్గవ ఎపిసోడ్ కోసం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ రాబోతున్నారని అధికారికంగా ప్రకటించారు.పుష్ప 2 సినిమా ప్రమోషన్లలో భాగంగా మరోసారి అన్ స్టాపబుల్ షోకు వచ్చి సందడి చేయబోతున్నారు అల్లు అర్జున్. ఇప్పటికే అల్లు అర్జున్ ఎపిసోడ్ పోస్టర్ రిలీజ్ చేశారు. త్వరలోనే ఈ ఎపిసోడ్ ప్రోమో విడుదల చేయనున్నారు. గతంలో పుష్ప సినిమా ప్రమోషన్స్ సమయంలో సైతం బాలయ్య అన్‌స్టాపబుల్ షోకి వచ్చి సందడి చేశాడు బన్నీ. ఇప్పుడు మరోసారి పుష్ప 2 ప్రమోషన్స్ కోసం వచ్చినట్లు తెలుస్తోంది. అన్‌స్టాపబుల్ షో నుంచే ఈ మూవీ ప్రమోషన్స్ షూరు చేయనున్నట్లు సమాచారం.మరోవైపు పుష్ప మూవీ ట్రైలర్ కౌంట్ డౌన్ మొదలైంది. ఇప్పటికే ఈ విషయం గురించి అఫీషియల్ అనౌన్స్మెంట్ ఇచ్చారు మేకర్స్. అలాగే పుష్ప ప్రమోషన్స్ పై దృష్టి పెట్టిన మేకర్స్.. ఇప్పుడు అన్‌స్టాపబుల్ షోలో బన్నీతో కలిసి డైరెక్టర్ సుకుమార్ కూడా రానున్నట్లు తెలుస్తోంది. కాగా అల్లు అర్జున్, బాలయ్యలను ఒకే వేదికపై చూడాలని ఫ్యాన్స్ ఆత్రుతగా వెయిట్ చేస్తున్నారు. అయితే ఇదే వేదికపై టీజర్ కూడా రిలీజ్ చేసే ఛాన్స్ లేకపోలేదు. అంతేకాకుండా బాలయ్య షోలో ఏయే అంశాలు చర్చకు వస్తాయో చూడాలి మరీ. పుష్ప 2 చిత్రానికి రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందిస్తుండగా.. రష్మిక మందన్నా, సునీల్, అనసూయ, ఫహద్ ఫాజిల్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.





# గోరుముద్ద నుంచే బ్యాక్టీరియా..!



అమ్మ చేతి గోరు ముద్ద.. బిడ్డలకు అమృతంతో సమానం! కానీ.. అది ఒకప్పటి మాట!! మనిషి జీర్ణకోశ కణజాలాన్ని అంటిపెట్టుకుని అల్సర్ నుంచి జీర్ణాశయ క్యాన్సర్ దాకా పలు వ్యాధులకు, సమస్యలకు కారణమవుతోంది హెలికోబ్యాక్టర్ పైలోరీ అనే బ్యాక్టీరియా. ఇది శరీరంలో చేరడానికి అమ్మ చేతి గోరుముద్ద కూడా కారణమే అని.. దీనిపై విస్తృతస్థాయిలో పరిశోధనలు చేసి 2005వ సంవత్సరంలో నోబెల్ బహుమతి అందుకున్న శాస్త్రవేత్త, ప్రొఫెసర్ బారీ మార్షల్ తెలిపారు. హెచ్.పైలోరీ వల్ల కలిగే నష్టాలు ప్రపంచానికి తెలియజేసేందుకు.. ఆ బ్యాక్టీరియాను తనకు తానే ఎక్కించుకుని, తన ఉదరాన్నే ప్రయోగశాలగా మార్చిన వ్యక్తి ఆయన!'హెచ్ పైలోరీ' బ్యాక్టీరియాపై పరిశోధనల కోసం తొలిసారిగా ప్రత్యేక కేంద్రాన్ని హైదరాబాద్ లో నెలకొల్పారు. దీనిని బారీ మార్షల్ ప్రారంభించారు. ఈ సెంటర్ కు 'బ్యారీ మార్షల్ సెంటర్'గా అని పేరు పెట్టారు. అపరిశుభ్రత, కలుషిత తాగునీరు తదితర కారణాలతో ఈ బ్యాక్టీరియా వృద్ధి చెందుతుందన్నారు. ఇంట్లో ఒకరికి సోకితే..మిగతా వారూ దీని బారినపడే ముప్పు ఉంది. 'హెచ్ పైలోరీ' సోకినప్పటికీ 80% మందిలో ఎలాంటి లక్షణాలు ఉండవు. కొద్దిమందిలో మాత్రం అజీర్తి, పొట్టలో నొప్పి, గ్యాస్ తదితర ఇబ్బందులుంటాయి. ఒక శాతం మందిలో మాత్రమే దీర్ఘకాలంలో ఇది పొట్ట క్యాన్సర్‌కూ దారి తీసే ఛాన్సుంది. కుటుంబంలో ఎవరైనా క్యాన్సర్ బారినపడిన చరిత్ర ఉంటే.. మిగతా సభ్యులు వెంటనే ఈ బ్యాక్టీరియా పరీక్షలు చేసుకుంటే మంచిది.హెచ్ పైలోరీ'పై ప్రత్యేక పరిశోధనల కోసం ప్రొఫెసర్ బ్యారీ మార్షల్ పేరుతో ప్రత్యేక కేంద్రం ఇప్పుడు హైదరాబాద్ లో అందుబాటులోకి వచ్చింది. ఈ బ్యాక్టీరియాతో దేశ జనాభా పెద్ద సవాలును ఎదుర్కొంటోంది అంటున్నారు వైద్యనిపుణులు. కుటుంబంలో జీర్ణకోశ క్యాన్సర్లు, అల్సర్ల బారిన పడినవారు ఉంటే.. వారు శ్వాస పరీక్షలతో పాటుగా ఎండోస్కోపీ లాంటి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ బ్యాక్టీరియా ఉంటే రెండు వారాల పాటు చికిత్సను తీసుకోవాలి. ఈ బ్యాక్టీరియా వ్యాప్తిని అడ్డుకునే మార్గాలు ప్రస్తుతానికి లేవు. అది ఎవరి ద్వారా అయినా, ఎలాగైనా మన జీర్ణకోశంలో చేరే అవకాశం ఉందంటున్నారు వైద్య నిపుణులు. పెద్దలలో ఈ బ్యాక్టీరియా కనబడితే టెట్రాసైక్లిన్స్ తరహా యాంటీ బయాటిక్ మందులను వాడాల్సి ఉంటుందన్నారు.

# పండుగ చేసుకుంటున్న భారత ఐటీ రంగం




డొనాల్డ్ ట్రంప్ గత పదవీకాలంలో హెచ్ 1బీ ఉద్యోగులకు జీతాలు, వీసా ఫీజులు పెరిగాయి. ఈ వ్యవధిలో ప్రస్తుతం 85,000కి పరిమితం చేసిన హెచ్1బీ వర్క్ వీసాల వార్షిక కేటాయింపును ట్రంప్ ప్రస్తుతం పునఃపరిశీలించవచ్చని నిపుణులు చెబుతున్నారు. గత ట్రంప్ పరిపాలనలో తిరస్కరణ రేట్లు ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 24 శాతానికి కి చేరుకున్నందున, హెచ్1బీ అప్లికేషన్లు కఠినమైన పరిశీలనను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా అంతర్జాతీయ విద్యార్థుల కోసం ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) వ్యవధి, అర్హత కూడా సమీక్షలోకి రావచ్చని అంచనా వేస్తున్నారు. ఈ భయాలు భారతీయులను వేధిస్తున్నా భారతదేశ బెంచ్ మార్క్ స్టాక్ సూచీలపై టెక్ స్టాక్లు ర్యాలీని నడిపించడంతో భారత ఐటీ కంపెనీలు రిపబ్లికన్ విజయాన్ని సంబరాలు చేసుకున్నాయి. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడతారని స్పష్టత రావడంతో బెంచ్ మార్క్ సూచీల్లో ర్యాలీకి ఆజ్యం పోసిన ఐటీ షేర్లు భారీగా పెరిగాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) షేర్లు 4.21 శాతం, ఇన్ఫోసిస్ 4.02 శాతం, టెక్ మహీంద్రా 3.85 శాతం, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ 3.71 శాతం చొప్పున బీఎస్ఈలో పెరిగాయి. అలాగే పెర్సిస్టెంట్ సిస్టమ్స్ 5.86 శాతానికి చేరుకోగా, ఎల్‌టీఐ మైండ్ ట్రీ 4.75 శాతం, విప్రో 3.75 శాతం పురోగమించాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ ప్రస్తుత పదవీ కాలంలో భారత ఐటీ రంగంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రభావితమయ్యే విషయాలను నిపుణులు అంచనా వేస్తున్నారు.

డాలర్ బలపడడం

ఐటీ కంపెనీలు వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణం మొదలైన వాటి చుట్టూ సులభమైన ఫైనాన్స్ విధానాలను ఆశిస్తున్నాయి. ఇది యూఎస్ కంపెనీల ఐటీ బడ్జెట్లను సడలించడంలో సహాయపడవచ్చు. బలమైన డాలర్ భారతీయ ఔట్ సోర్సింగ్ పరిశ్రమకు ప్రయోజనం చేకూరుస్తుంది. మెజారిటీ ఐటీ సేవల కంపెనీలు యూఎస్‌ను కీలక వ్యాపార మార్కెట్గా అందజేస్తున్నాయి. తద్వారా ఐటీ రంగం వారి నిర్వహణ ఖర్చులు భారతీయ రూపాల్లో ఉన్నప్పటికీ యూఎస్ కరెన్సీలో వారి ఆదాయంలో అధిక భాగాన్ని పొందుతుంది.విధాన రూపకల్పన

ప్రభుత్వం, సెనేట్, కాంగ్రెస్‌లను రిపబ్లికన్లు నియంత్రిస్తున్నందున విధాన రూపకల్పనలో స్థిరత్వం ఉండే అవకాశం ఉంది.

మెరుగైన పన్ను విధానాలు

కార్పొరేట్ పన్ను రేటును 21 శాతం నుంచి 15శాతానికి తగ్గించాలన్న డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం అమలైతే బడ్జెట్ ఒత్తిళ్లను తగ్గించడానికి, యూఎస్ కంపెనీల టెక్ ఖర్చులను విస్తరించడానికి, తద్వారా యూఎస్‌లో నమోదు చేసుకున్న భారతీయ స్టార్టప్లకు, టెక్నాలజీ కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది..

చైనాకు ప్రత్యామ్నాయం

చైనాపై డొనాల్డ్ ట్రంప్ కఠినమైన వైఖరి అంటే భారతదేశానికి యూఎస్ నిధుల ప్రవాహం పెరుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా భారతదేశంలో ఏఐతో పాటు సెమీకండక్టర్ల వంటి అధునాతన సాంకేతికతలపై యూఎస్ పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంది.

# టీమిండియా అక్కడా విఫలమైతే ఇంటికేనా..?

స్వదేశంలో న్యూజిలాండ్ తో జరిగిన 3 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను టీమిండియా వైట్ వాష్ అవడంతో రోహిత్ సేన విమర్శల పాలయిన సంగతి తెలిసిందే. దేశ క్రికెట్ చరిత్రలో మొదటి సారి టీమిండియా భారీ ఓటమిని చవిచూసింది. ఈ ఘోర ఓటమిపై పోస్టుమార్టం చేయడానికి బీసీసీఐ సుదీర్ఘంగా ఆరు గంటల పాటు సమీక్ష నిర్వహించింది. కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గంభీర్, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అగార్కర్‌ను బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షా ప్రశ్నించినట్లు తెలుస్తోంది.ఈ సమావేశంలో గౌతమ్ గంభీర్‌పై రోహిత్ శర్మ పలు ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది. ఆఖరి టెస్టుకి ముంబయి పిచ్‌ను గంభీర్ మార్పించడంపై కూడా సమావేశంలో మండిపడినట్లు తెలుస్తోంది. రెండో టెస్టులో విఫలమైనప్పటికీ మూడో టెస్టులోనూ స్పిన్ పిచ్‌ను ఎందుకు సిద్ధం చేశారు? ఆ మ్యాచ్‌లో బుమ్రాను ఎందుకు తప్పించారు? ఇక ఆస్ట్రేలియా పర్యటనకు ప్రణాళికలు ఏంటి? అని గంభీర్-రోహిత్‌ను బీసీసీఐ ప్రశ్నించింది. జట్టు ఎంపికలో గౌతమ్ గంభీర్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నాడని ఇప్పటికే పలు వార్తలు వెలువడగా.. బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్ కోసం ఆస్ట్రేలియా వెళ్లనున్న జట్టు సెలక్షన్ పై కూడా బీసీసీఐ పెద్దలు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఆస్ట్రేలియా టూర్‌కి జట్టుని కూడా గంభీర్‌కి నచ్చినట్లే ఎంపిక చేశాడని ఆరోపణలు వినిపించాయి. దాంతో జట్టు ఎంపికపై ఇప్పటికే గుర్రుగా ఉన్న రోహిత్ శర్మ.. గంభీర్‌పై అవకాశం రాగానే కోచింగ్ శైలితో పాటు అన్ని విషయాల్ని రివ్యూలో చెప్పినట్లు తెలుస్తోంది.ఇక ఈ సమీక్షతో సంబంధం లేకుండా గంభీర్‌పై బీసీసీఐకి భారత జట్టులోని కీలక ఆటగాళ్లు ఫిర్యాదు చేశారని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఆటగాళ్ల పేర్లను పేర్కొనకుండా జట్టులోని ప్రధాన సీనియర్లు ఈ ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. జట్టు వ్యూహాల్లో గంభీర్‌తో విభేదాలు వస్తున్నట్లు సీనియర్లు పేర్కొన్నారని రాసుకొచ్చాయి. ఒకవేళ ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ జట్టు విఫలమైతే.. గౌతమ్ గంభీర్‌ను తొలుత టీమ్ వన్డే, టీ20 కోచింగ్ బాధ్యతల నుంచి తప్పిస్తామని హెచ్చరించినట్లు తెస్తోంది. ఆస్ట్రేలియా టూర్‌లో భారత్ జట్టు విఫలమైతే వన్డే, టీ20 కోచ్‌గా వీవీఎస్ లక్ష్మణ్‌ను ఎంపిక చేయాలని బీసీసీఐ భావిస్తోందట. టెస్టులకి మాత్రం గౌతమ్ గంభీర్‌ను కొన్నాళు కొనసాగించి ప్రత్యామ్నాయం గురించి ఆలోచించబోతున్నట్లు తెలుస్తోంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..